



# వార్తా మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, మార్చి 2, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## సరైన స్టడీస్ లేకుండానే మేడిగడ్డ నిర్మాణం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: "భూగర్భంలో రాతిపొరల నిర్మాణ క్రమాన్ని తెలిపే కీలకమైన 'జియోలాజికల్' ప్రొఫైల్ స్టడీ లేకుండానే మేడిగడ్డ బ్యారేజీని నిర్మించారు. అందువల్లే జియోలాజికల్ ప్రొఫైల్‌తో కూడిన సెక్షనల్ డ్రాయింగ్స్‌ను 'నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)కి ఇవ్వలేకపోయాం. అంతేకాదు.. బ్యారేజీ నిర్మాణ సమయంలో థర్డ్ పార్టీ పర్యవేక్షణ, క్వాలిటీ కంట్రోల్ నిర్వహణ జరగలేదు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఏటా వర్షాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీకి తనిఖీలు నిర్వహించలేదు. అందువల్ల ఈ వివరాలను కూడా ఎన్డీఎస్ ఏకు ఇవ్వలేకపోయాం.." అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎన్డీఎస్ఏకు కాంగ్రెస్ ప్రభుత్వం సమా చారం ఇవ్వలేదని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సలహాదారు వెదిరె శ్రీరామ్ చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. బ్యారేజీ నిర్మాణం పూర్తయిందంటూ కాంట్రాక్టర్‌కు తప్పుడు మార్గంలో సర్టిఫికెట్లు జారీ చేశారని, వాటి వెనక ఏదో మతలబు ఉందని విజిలెన్స్ నివేదిక ఇచ్చిందని చెప్పారు. బ్యారేజీలోని ప్రతిబ్లాక్ నిర్మాణం పూర్తయినట్లు ధ్రువీకరించే సర్టిఫికెట్లను గత ప్రభుత్వం సిద్ధం చేయలేదని.. అందుకే వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్లను ఎన్డీఎస్ఏకు అందజేయలేదని వివరించారు. ఈ అంశాలన్నింటినీ ఎన్డీఎస్ఏకు రాతపూర్వకంగా కూడా తెలిపామన్నారు. ప్రాజెక్టులో అవకతవకలపై న్యాయ సలహా తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నామని చెప్పారు.



త్వరలో

## రైతు కమిషన్.. విద్యా కమిషన్!

### కౌలురైతుల రక్షణ అంశంపై అఖిలపక్ష సమావేశం కూడా..

### సామాజిక, పౌర సంస్థల ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్

### రైతు భరోసా ఎవరెవరికి అందాలన్నది తేల్చాల్సి ఉందని వెల్లడి

హైదరాబాద్: త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, విద్యా రంగంపై (ఎడ్యుకేషన్) కమిషన్లను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని చెప్పారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వారి సంక్షేమం, వ్యవసాయరంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు, సూచనలు అందిస్తుందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో సీఎం రేవంత్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజాహిత కార్యక్రమా లు చేపట్టిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకా రం సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నా మన్నారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా నాలుగు గ్యా రంటీలను అమలు చేశామ ని.. రైతులు, నిరుద్యోగుల కు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడతామని చెప్పారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమా వేశం నిర్వహిస్తామని.. ప్రత్యేక చట్టం తీసుకురా వాలనే ఆలోచన ఉందని రేవంత్ చెప్పారు. రైతు భరోసా అనేది రైతులు పంటలు వేసేందుకు అందించే పెట్టుబడి సాయ మని.. అది ఎవరికి ఇవ్వాల న్న దానిపై విస్తృత చర్చ జరగాలని పేర్కొన్నారు. నిస్సహాయులకు, అసలైన అర్హు లకు చెప్పిన దాని కంటే ఎక్కువ సాయం చేయాలనేది తమ ఆలోచన అని రేవంత్ చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. పంట మార్పి డికి, అన్ని పంటల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వా ల్సి న అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో పాఠశా లలు, విద్యాలయాలను మెరుగుపర్చేందుకు ప్రభు త్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని తెలి పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా.. దాదాపు 25 ఎకరాల్లో ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లుగా ఏర్పా టు చేస్తామని, దీనితో కుల, మత వివక్ష కూడా తొల గుతుందని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని, దశలవారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామని తెలి పారు. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ మరింత సమ ర్థంగా జరిగేలా చూస్తామన్నారు. నిరుద్యో గులకు ఉద్యో గాల కల్పన కోసం తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచ ేస్తుందని చెప్పారు. సీఎంను కలసిన వారిలో ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్, యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదం డరాం, ప్రొఫెసర్ హర గోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వ ర్‌రావు, రమ మేల్కొటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ పురుషోత్తం, గాదె ఇన్నయ్య తదితరులు ఉన్నారు.



## కాళేశ్వరంపై కుట్ర

### ప్రాజెక్టును విధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కపట నాటకం: హరీశ్

### కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టడానికే 'చలో మేడిగడ్డ' చేపట్టాం: కేటీఆర్

జనగామ: రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభు త్వం మేడిగడ్డలో తలెత్తిన లోపాన్ని సాకుగా చూపించి మొత్తం కాళేశ్వరాన్ని విధ్వంసం చేసే కుట్రకు పాల్పడుతోందనే అనుమానాలు కలుగుతున్నాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అసెంబ్లీ సాక్షిగా రేవంత్ చేసిన ప్రకటన, గతంలో రేవంత్ బాంబులు పెట్టి ప్రగతిభవన్ పడగొడతానన్న మాటలు తమ అనుమానాన్ని బలపరుస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ట పన్నాగాన్ని బయటపెట్టేందుకే బీఆర్ఎస్ పార్టీ మేడిగడ్డ వద్దకు రావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నేతలతో కూడిన రెండు వందల మంది బృందం మిగతా మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శించింది. 'చలో మేడిగడ్డ'పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ మంత్రి కడియం శ్రీహరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు ప్రసంగించారు.

## మోదీ పుణ్యక్షేత్రంలో నిలబడి మాట తప్పారు: తిరుపతి సభలో షర్మిల



తిరుపతిలో ఇవాళ కాంగ్రెస్ న్యాయ సాధన సభ నిర్వహించారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అధ్యక్షతన జరిగిన ఈ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ చింతా మోహన్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ వర్గాలు సభను ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభగా అభివర్ణించాయి. ఈ సభను ఎస్వీ తారకరామ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఈ సభలో షర్మిల ప్రసంగిస్తూ... 2014లో ప్రధాని నరేంద్ర మోదీ తిరుపతిలోని ఇదే మైదానానికి వచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు తిరుపతి ప్రజల సాక్షిగా మోదీ హామీ ఇచ్చారని వెల్లడించారు. "రాజకీయాల కోసం, ఓట్ల కోసం, ఆంధ్ర ప్రజల మెప్పు కోసం పదేళ్లు ప్రత్యేక హోదా అని అప్పటి బీజేపీ నాయకుడు, ఇప్పటి ప్రధానమంత్రి మోదీ ఇదే మైదానంలో వాగ్దానం చేశాడు. ఆనాటి సభలో మోదీ ఎన్ని మాటలు చెప్పాడు. ఆంధ్ర ప్రజల వేదన నాకు అర్థమవుతోందని అన్నాడు. మీకు భరోసా ఇవ్వడానికే ఇక్కడికి వచ్చాను అన్నాడు, ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తానన్నాడు, దేశంలోని ఇతర నగరాలకు దీటైన రాజధాని నిర్మిస్తామని అన్నాడు. పెట్రో వర్సిటీ అన్నాడు... ఒక్కటైనా నెరవేరిందా? కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా అనేది రాష్ట్ర ప్రజల హక్కు. పునర్ విభజన చట్టంలో ఉన్న ప్రతి అంశం ఏపీ ప్రజల హక్కు. అద్భుతమైన రాజధాని నిర్మాణం, పోలవరం, కడప స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం పోర్టు, విశాఖ నుంచి చెన్నై వరకు ఇండస్ట్రియల్ కారిడార్, ఉత్తరాంధ్ర, రాయలసీమకు స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజీలు కూడా ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు. ఇన్ని హక్కులు మనం కలిగి ఉన్నప్పటికీ, ఒక్కటైనా మనకు లభిస్తుందా అనేది ప్రజలు ఆలోచించాలి.




## చదువులు చక్కదిద్దేందుకు ఏకంగా రూ.73,000 కోట్లు వెచ్చించాం: సీఎం జగన్

విజయవాడ: పేదింటి పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా, తరతరాల తలరాతలను మార్చాలని గత 57 నెలలుగా మనందరి ప్రభుత్వం అడుగులు వేగంగా ముందుకు వేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఒక్క చదువులతోనే పేదరికాన్ని అధిగమించడం సాధ్యమని బలంగా విశ్వసించి విద్యారంగాన్ని సమూలంగా సంస్కరించినట్లు చెప్పారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి, విద్యా కానుక, గోరుముద్ద, నాడు– నేడు తదితర పథకాలు, కార్యక్రమాల ద్వారా పేదల ఉన్నత చదువులకు భరోసా కల్పించామన్నారు. ప్రభుత్వ టీచర్లకు చెల్లించే జీతభత్యాలు కాకుండా పేద పిల్లలు చదువుకునేలా ప్రోత్సహిస్తూ వివిధ పథకాలు, సర్కారు స్కూళ్లను తీర్చిదిద్దేందుకు ఏకంగా రూ.73 వేల కోట్లకుపైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు. పేదింటి బిడ్డల ఉన్నత చదువులకోసం ఇంతగా పరితపిస్తుంటే పెత్తందారులైన దుష్ట చతుష్టయానికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా 2023 అక్టోబరు%--%డిసెంబరు త్రైమాసికానికి సంబంధించి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను సీఎం జగన్ శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఐదేళ్లుగా విద్యారంగ పురోభివృద్ధి కోసం తీసుకున్న విప్లవాత్మక చర్యలను వివరించారు.

## 119 నియోజకవర్గాల్లో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ముదిగొండ: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పదిహేను రోజుల్లోగా అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ కేంద్రాల్లో నిపుణులైన అధ్యాపకులతో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఉద్యోగ నియామకాల పరీక్షలను లీకేజీలు లేకుండా పారదర్శకంగా చేపడతామని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు బకాయిలు లేకుండా ప్రతినెలా వేతనాలు చెల్లిస్తామని వెల్లడించారు.

# విద్యార్థులు మానసిక ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలి

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సైకాలజీ పై అవగాహన కార్యక్రమం

దేవరకొండ మార్చి 01 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం నల్గొండ వారి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో సైకాలజీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, డాక్టర్ లక్ష్మణ్ నాయక్ సైకాలజిస్ట్, జిల్లా ఆర్ సి ఓ లక్ష్మయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర రామ్ సింగ్ నెహ్రూ యువ కేంద్రం అధికారి బి.ప్రవీణ్ సింగ్ ల అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతు విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోవద్దని దృఢ నిశ్చయంతో వాటిని ఎదుర్కోవాలని వారు తెలియజేశారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా మానసిక ప్రశాంతతను ఆత్మస్థైర్యంతో సాధించాలని వారు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం కె నాయక్ ప్రధాన కార్యదర్శి తాళ శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ తాళ్ల సురేష్ రాక్ స్టార్ రమేష్ చందు నవీన్ భావన ఝాన్సీ చంద్రశేఖర్ డాన్స్ మాస్టర్ జగన్ విద్యార్థులు కీరాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు...

## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ గా ప్రొఫెసర్ కె.అర్జున్‌రావు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 1 : ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ కె అర్జున్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి.రవీందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న ప్రొఫెసర్ కె అర్జున్ రావు మాట్లాడుతూ నాకెంతో ఇష్టమైన వృత్తిలో కొనసాగుతూ ప్రిన్సిపాల్ గా అవకాశం దక్కినందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచే విద్యార్థులను చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.





## ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్‌గా సత్యనారాయణ

వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 1 : ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి. సత్యనారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమమద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అవాంఛనీయ సంఘటనలు ఎక్కడ జరిగినా, అపరిచిత వ్యక్తులపై అనుమానం వచ్చినా స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. స్టేషన్ సిబ్బంది నూతన సిఐ సత్యనారాయణకు శాలువాలాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో పనిచేసిన సైదిరెడ్డి సరూర్ నగర్ పోలీసుస్టేషన్ కు బదిలీపై వెళ్ళారు. పహడి షరీఫ్ లో పనిచేసినటువంటి సత్యనారాయణ ఇబ్రహీంపట్నంకు బదిలీపై వచ్చారు.

# ప్రశ్నార్థకరంగా మారిన దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల

## యుఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సౌభన్

దేవరకొండ మార్చి 01 వార్త మిర్రర్ : ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ అధ్యక్షులు సౌభన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మొహమ్మద్ సౌభన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటే విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వస్తాయని నమ్మకంతో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదవడం జరుగుతుంది. కానీ దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న దేవరకొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. విద్యార్థులు ముందుగానే పిహెచ్సి సర్టిఫికెట్ కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేయడం జరిగింది. కానీ ప్రిన్సిపాల్ మాత్రం విద్యార్థులపై సవతి ప్రేమ చూపిస్తూనారు అధికారులు ఇచ్చిన ఫామ్స్ కూడా వాటిని సరిచూడకుండా,విద్యార్థులకు అందా చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి. గురువారం నాడు జరిగిన ఇంటర్ సెకండ్ ఇయర్ మొదటి ఎగ్జామ్ రోజున దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బాలుర కళాశాలకు చెందిన విద్యార్థి సతీష్ ఓ.ఏ గ్రూప్ మొదటి పరీక్షకు వెళ్లడం జరిగింది అక్కడ ఉన్నటువంటి సిఎస్ మేడం కళ్ళు కనిపియ్యని విద్యార్థితో పాటు వచ్చినా స్రాయిబ్ కు లోపల అనుమతించలేదు.సి ఎస్ అధికారి మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మాకు మీ యొక్క సర్టిఫికెట్లు పంపలేదు అని ఆమె తెలిపారు.అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళలేదు అని మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు ఇదే




కాకుండా ప్రభుత్వ బాలూర కళాశాలలో అనేకమైన సమస్యలకు కారణం అవుతున్నారు.గత సంవత్సరం కళాశాలలో మార్కెట్ ఏర్పాటుకు వైఫల్యం,కళాశాలలో లెక్చరర్స్ గొడవలు,ప్రాక్టికల్స్ ఎగ్జామ్ జరిగేటప్పుడు మద్యం తాగి వచ్చిన పట్టించుకోని ప్రిన్సిపాల్, మొదలైనవి దుష్ట కళాశాలలో భవిష్యత్తుకు ప్రశ్నార్థకం రానున్న రోజులలో ఇలానే వైఫల్యానికి గురి అయితే విద్యార్థులు ఎవ్వరు ఈ కళాశాలలో చేరారని తల్లిదండ్రులు ఆవేదన చేశారు. కళాశాలను కాపాడాలని విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నంత అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వడ్యా రాజేష్ యుఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నారై పాలసీ అమలు చేయలి

## దమ్మామ్ లోని తెలంగాన ప్రవాసీల డిమాండ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 1 : ఎన్నారై పాలసీ అమలు కావాలని సౌదీ అరేబియాలో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసీలు దమ్మంలో పట్టణంలో 50 మంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నారై పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ లో చనిపోయిన డెడ్ బాడీ ఇండియాకు పంపడానికి నానా కష్టాలు పడుతున్నాం. చనిపోయిన కొడుకు ఇంటికి రాక కన్నతల్లి దండ్రులు,కట్టుకున్న భార్య ,కన్నబిడ్డలు, కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయి మంచాన పడుతున్నారు. ఇవి అన్ని విషయాలు ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ ప్రవాసిలు ధమ్మాం పట్టణంలో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం ఎన్నారై పాలసీ అమలు చేస్తాం అని 500 కోట్ల బడ్జెట్ పెడదామని చెప్పేసి గత పది సంవత్సరాలుగా గల్ఫ్ అన్నలకు మొండి చేయి చూపెట్టింది. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో గల్ఫ్ లో నివసిస్తున్న ప్రవాశీలను ఆదుకుంటాము, చనిపోయిన వారికి ఐదు లక్షలు ఇస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టారు. కానీ మొన్న అసెంబ్లీ బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల గురించి ఏ ఒక్క ఎమ్మెల్యే గాని మంత్రి గాని మాట్లాడలేరు. గల్ఫ్ కార్మికులను చిన్నచూపు చూస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ గల్ఫ్ కార్మికులను ఆదుకునే నాధుడు మాత్రం ఇప్పటికి ఒక్కరు ముందుకు రాలేరు. ఇప్పటికైనా దయచేసి



అసెంబ్లీ బడ్జెట్లో మా గల్ఫ్ అన్నలకు 500 కోట్ల బడ్జెట్ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదీ ఎన్నారై అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గచ్చుకాయల మోహన్, రాజు, సామి, దేవదాస్, శ్రీనివాస్ తెలంగాణ ప్రవాసీలు పాల్గొన్నారు.

# గురునానక్ విద్యసంస్థలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 1 : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో వార్షిక క్రీడల ఉత్సవం "खेल మహోత్సవ్ 2024 " ను సిబ్బంది, వి ద్యార్థులు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. కబడ్డీ, వాలీ బాల్, క్రికెట్, 100 మీటర్స్, 200 మీటర్స్ 500 మీటర్స్ ట్రాక్ ఈవెంట్స్ తో పాటుగా ఇతర విభాగాలలో ఈవెంట్స్ ని నిర్వహి ంచడం జరిగింది. కార్యక్రమంలో దాదాపుగా 1500 విద్యార్థులు సిబ్బంది కలిసి వారికి ఆసక్తి ఉండి ప్రతిభను చాటుకునే వీలున్న క్రీడా విభాగాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కళాశాల వైస్ చైర్మన్ శ్రీ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని జాతీయ గీతంతో మొదలుపెట్టి బెలూన్లను గాల్లోకి వదిలి క్రీడా మహోత్సవాన్ని ప్రారంభం చేయడం జరిగింది. ఇలాంటి క్రీడా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసే ఒక చక్కని వేదికగా వాడుకోవాలని తద్వారా భవిష్యత్తులో జిల్లా తరపున రాష్ట్రం



తరపున మరియు దేశం తరపున ఆడి అటు దేశానికి రాష్ట్రానికి మరియు చదువుకున్న కళాశాల పేరుప్రఖ్యాతులు నలు దిశలా చేరేలా తమవంతు ప్రయత్నం చేయాలనీ క్రీడాకారులకు చెపుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అయన పిలుపునిచ్చారు. డాక్టర్ హెచ్ ఎస్ సైని మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో తమ నైపుణ్యాన్ని ప్రతిభను పసిగట్టి అలాంటి వారికి తగినంత శిక్షణను ఇచ్చి కళాశాలకె పరిమితం కాకుండా వారి ప్రతిభను తీర్చిదిద్ది వారిని రాష్ట్ర మరియు దేశం తరపున ఆడే క్రీడాకారులుగా తయారుచేయాలని ఆ భాధ్యత ఫీజికల్ ఫిట్నెస్ మరియు సిబ్బంది తీసుకోవాలని అయన సూచించడం జరిగింది. క్రీడలలో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థులు మరియు విద్యార్థినులకు వారు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే వెంకట రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి పార్థసారథి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషిసాయాల్, హోమియో పతిక్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక బి వై, డీన్ ఆర్ ఎండ్ డి డాక్టర్ రంగనాయకులు, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ఈవెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ హరీష్ కుంద్రా మరియు విద్యార్థుల సిబ్బంది పాల్గొని ఘనంగా ఈ క్రీడా వేడుకలను జరుపుకున్నారు.



## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు వట్టి కోటి శేఖర్- ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టి కోటి శేఖర్ –ఉప్పల లింగస్వామి మంత్రి గారితో ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే 6 గ్యారెంటీలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి వట్టి కోటి శేఖర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపికి డిపాజిట్లు కూడా రావని మంత్రితో తెలిపారు ఉప్పల లింగస్వామి వట్టి కోటి శేఖర్

## పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్

మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తనయుడు గడ్డం వంశి రోషిని దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర యువ జన కాంగ్రెస్ కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పంచ ముఖి ఆంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వంశీ దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరిన్ని జరుపుకోవాలని కోరుకుంటూ రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్పుల కిరణ్ కుమార్, సురేందర్, గడ్డం శ్రీను,రవి పటేల్,సదానందం,సాయి,రాములు, అశ్రఫ్ లు పాల్గొన్నారు..





## శ్రీ చైతన్య స్కూల్ లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో

మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీనగర్ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎక్స్పో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జాడి పోచయ్య, జిల్లా సైన్స్ అధికారి సాయిలు మధుబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు దాదాపు 100 ఎగ్జిబిట్‌లను సిద్ధం చేసి ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం రాజు,డివిజనల్ మేనేజర్ సదాశివారెడ్డి ,ప్రిన్సిపాల్ అయూబ్, బ్రాంచ్ వన్ ప్రిన్సిపాల్ జాబిన్ , కోఆర్డినేటర్లు కోటేశ్వరరావు, జయశ్రీ, రోజారాణి, ఇంచార్జిలు రమేష్ ,ఆసియా, కృష్ణవేణి లు పాల్గొన్నారు.




## ఘనంగా ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాలు

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ఆర్టీసీ సంస్థలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న పగిళ్ళ ముత్యాలు ఈ రోజు అనగా శుక్రవారం నల్లగొండ లో పదవి విరమణ మహోత్సవం మరియు షష్ఠి పూర్తి మహోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమనకు .బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ హాజరై అయిన మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా కుటుంబం బాధ్యతలు ఉద్యోగం రీత్యా డ్రైవర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అందరికి ఆదర్శ ప్రాయంగా నిలిచాడు అని అన్నారు. ఈ సందర్భంగా పూలమాల వేసి సాలువతో సన్మానం చేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె సత్తయ్య గౌడ్ .పాలకూర యాదయ్య గౌడ్.సిలివేరు మలేష్ కూమర్. వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 3 న సాయి సన్నిధిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో

చింతపల్లి, వార్తమిర్రర్ మార్చి 1 : షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చింతపల్లి నిర్వహణలో కేర్ అండ్ కేర్ ఛారిటీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరము 3వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహించబడునని షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చింతపల్లి వారు తెలియజేయడం జరిగింది.



సూచనలు : 1. ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు అవసరంలేదు 2. ఎటువంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు 3. కళ్లజోళ్లు ఉచితంగా ఇవ్వబడును 4. ఆపరేషన్ లు సంస్థ వారు వారి సొంత ఖర్చులతో హైదరాబాద్ తీసుకుని వెళ్లి ఆసుపత్రిలో చేయించెదరని సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ ధనుంజయ తెలిపారు.

## చదువులో ప్రతిభ కనబరుస్తూ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రజియా



మిర్యాలగూడ, మార్చి 1:- (వార్త మిర్రర్) : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు నివాసి అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా ఆర్ అండ్ బి రిటైర్డ్ ఎంప్లాయ్ అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా చిన్నతనం నుండే చదువులో అత్యంత ప్రతిభ కనబరుస్తూ పాఠశాల, కళాశాలలో ప్రతిభ కనబరుస్తూ వచ్చారు. కేజీబీవీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూనే రజియా సుల్తానా పోటీ పరీక్షలు రాసారు. ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్, పిజిటి, టీజీటీగా సోషల్ విభాగంలో ఎంపికైంది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గృహ వినియోగదారులకు జీరో బిల్లులను అందజేసిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి

మిర్యాలగూడ, మార్చి 1:- (వార్తమిర్రర్) : గృహజ్యోతి పథకం కింద మిర్యాలగూడ పట్టణంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వినియోగదారులకు ప్రయోజనం పొందుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్లులను శుక్రవారం సాయంత్రం పట్టణం లోని వార్డులలో ఇంటింటికి తిరిగి అర్హులైన గృహ వినియోగదారులకు జీరో బిల్లులను చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి, విద్యుత్ ఒన్ టౌన్ ఏఈ వెంకట్ రెడ్డి తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో లైన్ మెన్ జనార్ధన్, హెల్పర్ మునీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బిల్లులను చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి, విద్యుత్ ఒన్ టౌన్ ఏఈ వెంకట్రెడ్డితో కలిసి అందజేశారు.



## మార్చి 1 మాదిగ అమరవీరుల దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 01 : చౌటుప్పల్ మండలం లో ఎమ్మార్పీఎస్ ఏంజెఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం చౌటుప్పల్ మున్సిపాలిటీ వలిగొండ రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జరపడం జరిగింది ఈ ముఖ్య అతిథిగా దళిత ఉద్యమాల నాయకుడు బోయ దేవేందర్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ జాతి అభివృద్దే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జాతి ఉద్యమ యుద్ధంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు ప్రతి సంవత్సరం మార్చి01 మాదిగ అమరవీల దినోత్సవం జరుపుకోవాలని వారి ఆశల కోసం పోరాటాలు చేయాలని జాతి అభివృద్ధి చెందుతవరకు రాజకీయల అతీతంగా పోరాటం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదరి శ్యామ్, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి, బోదుల నరేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల బిక్షపతి,ఆరుట్ల నర్సింహా,బర్రె సుధాకర్, బోదుల పరమేష్, బోదుల గణేష్, బోదుల మహేష్, ఆరుట్ల విగ్నేష్, ఉదరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

## మాదిగ అమరుల స్ఫూర్తితో వర్గీకరణను సాధిస్తాం..ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : మాదిగ జాతి సామాజిక ఆర్థిక రాజకీయ విముక్తి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.మార్చి 1 న మాదిగ అమరవీరుల రోజును పురస్కరించుకొని ఆర్ట్స్ కళాశాల ముందు ఎమ్మెస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాదిగ అమరులకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ " ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ముప్పై ఏళ్ళుగా రాజీలేని పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ పోరాటంలో నేలకొరిగిన వీరులు జాతి కోసం ప్రాణాలు అర్పించి చిరస్మరణీయ్ములుగా మిగిలిపోయారని అన్నారు. వారి త్యాగాలను వృధాగా కానివ్వమని అన్నారు. మాదిగలు తమ జాతి కోసం ఒక వైపు, సమాజం కోసం మరో వైపు ఆలోచన చేసి అనేక ఉద్యమాల్లో పాల్గొని త్యాగాలు చేశారని అన్నారు. అయితే అన్ని రంగాల్లోఅణగారిపోయిన మాదిగలు తమ జాతి కోసం ప్రాణాలు అర్పించి గోప్ప ఉద్యమ స్ఫూర్తిని చూసి మాదిగలు గర్వపడుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించడమే అమరులకు ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. వర్గీకరణ సాధించడం కోసం జాతి యావత్తు అంకితభావంతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో... ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు



సిహెచ్.సోమశేఖర్ మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ డిబిఎస్ఏ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, జాతీయ కార్యదర్శి పల్లేర్ల సుధాకర్ మాదిగ,జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులు ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ, ఓయూ ఇంఛార్జి నలిమెల వంశిరాజు మాదిగ,సీనియర్ నాయకులు యడవెల్లి అజయ్ మాదిగ,అరుణ్ మాదిగ,క్రాంతి, ప్రణయ్ ,విద్యార్థి సంఘాల నాయకులు సాగర్, మనోజ్, రాజేష్,సురేష్ ,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు



## వివాహ విందుకు హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

శంకర్‌పల్లి: మార్చి 01: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం, బాల్ రెడ్డి గూడెం గ్రామాలకు చెందిన నూతన వధూవరులు నికిత, వెంకట్రాం రెడ్డి ల వివాహ విందుకు శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వివాహ విందు మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ జెపిఎల్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. నూతన వధూవరులకు మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మధుసూదన్ రెడ్డి వెంట శంకర్‌పల్లి మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## చందంపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట మార్చి 01 వార్త మిర్రర్ : చందంపేట మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడపడానికి అహర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలో కొన్ని గ్రామాలలో విస్తృత పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా చందంపేట మండలం పొగిళ్ల,రేకుల వలయం, పాత కంబాలపల్లి, రేకుల గడ్డ, చిత్రియాల, పెద్ద మూల, గాగిళ్ల పురం, గన్నేర్లపల్లి, మానవత్ తండా పలు గ్రామాలలో రెండు కోట్ల 11 లక్షలు రూపాయలతో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం, అంగన్వాడి భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేకుల వలయం చెంచు కాలనీ వారితో మాట్లాడుతూ చెంచులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవికాలంలో చందంపేట మండలంలోని కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు తెలిపారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచించారు.. చందంపేట మండలంలో ముఖ్యంగా పోడు భూముల సమస్యలు పరిష్కారం లేని దిశగా ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించే దిశగా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాటిని పరిష్కరించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పోడు భూముల సమస్యలు లేకుండా త్వరలోనే ఈ సమస్యను చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో నాలుగు పథకాలను అమలుపరిచామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట జెడ్పిటిసి బుజ్జిలచ్చిరాం నాయక్,



చందంపేట మండల ఎంపీపీ పార్వతి చందు నాయక్,చిత్రీయాలా పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, దేవరకొండ ఏఎంసీ మాజీ చైర్మన్ ముక్క మాల వెంకటయ్య గౌడ్, మాజీ అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్ ఖాన్, తిమ్మాపురం పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లచ్చిరాంనాయక్, దేవరకొండ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఎంపీటీసీ కోటి లక్ష్మణ్ నాయక్, పోలేపల్లి ఎంపీటీసీ మంజుల మోతిలాల్, గాగిళ్ల పురం ఎంపీటీసీ రంజిత రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచులు లింగాల వెంకటయ్య లోకేష్ నాయక్ మద్దిమడుగు రవి, బిక్యా నాయక్ తమ నాయక్ కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్ రాజేందర్ రెడ్డి తిరుపతిరెడ్డి ఎలిజర్ల వెంకులు సుభాష్ నాయక్ రామావత్ సాయి కేతావత్ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు...



## ఎమ్మెస్ ఎఫ్ టి ఎస్ ఆధ్వర్యంలో ఓయూలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1...ఎస్సీ వర్గీకరణ కోసం దండోరా ఉద్యమంలో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఎమ్మెస్ ఎఫ్ ....టిఎస్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు,రీసెర్చ్ స్కాలర్ యల్ నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్,జాతీయ నాయకులు వెంకటిగల్ల వెంకటేష్,జిల్లా వెంకట్,నక్క రమేషు ,బోయ ప్రవీణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమిడేల్లి తిరుమలేశు,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కానుగంటి సురేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీకాంత్, విష్ణు,రవి,శ్రీకాంత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## గృహజ్యోతి రానివారు ఆధార్, రేషన్ కార్డ్ వివరాలను సంబంధిత కార్యాలయంలో సరి చేయించుకోవాలి: ఎడిఇలు రవికుమార్, రవీందరరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 1:-( వార్త మిర్రర్) : విద్యుత్తు వినియోగదారులు అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు మార్చి ఒకటి నుండి జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నదని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి రాని వినియోగదారులు ప్రజా పాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల ఎంపీడీవో ఆఫీస్, మున్సిపాలిటీ ఆఫీసులో సరిచూసుకొని తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసు నందు వారి యొక్క ఇంటి కరెంట్ బిల్లు, మండల పరిషత్ ఆఫీసు నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహ జ్యోతి పథకం కింద నమోదు చేయించుకోవాలన్నారు.. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ఎంపీడీవో ఆఫీసులో పోర్టల్ లాగిన్ అవుతున్నాయన్నారు. ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు



నెంబరు ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబరు మరియొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తున్నది అర్హులైన వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు. ఎఈ లు వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాసలైన్మెన్ సోమాచారి, మురళిమోహన్ పాల్గొన్నారు.



## సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన సొసైటీ డైరెక్టర్ జంగయ్య

శంకర్‌పల్లి: మార్చి 01: (వార్త మిర్రర్ న్యూస్): గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తీరుస్తానని శంకర్‌పల్లి మండల సొసైటీ డైరెక్టర్ జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా తమ సొంత గ్రామమైన టంగటూరు గ్రామ ప్రజలకు టంగుటూరు నుండి మోకిల వరకు వాహనాలపై ప్రయాణించాలంటే రోడ్డు సరిగ్గా లేనందున జంగయ్య దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే సొసైటీ డైరెక్టర్ జంగయ్య స్పందించి శుక్రవారం దగ్గరుండి మోకిల - టంగటూరు గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు తన సొంత ఖర్చుతో చేయించడం జరిగింది. రెండు గ్రామాల రాకపోకలకు రోడ్డు వేయించినందుకు గ్రామస్తులు సొసైటీ డైరెక్టర్ జంగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.



## శంకర్పల్లి మండలవాసికి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

శంకర్‌పల్లి: మార్చి 01 (వార్త మిర్రర్ న్యూస్):- ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు ఆ యువకుడు. పట్టుదల, నిరంతర శ్రమ, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు... శంకర్‌పల్లి మండల పరిధి లోని రావులపల్లి కలాన్ గ్రామానికి చెందిన కౌంకుట్ల శ్రీనివాస్ రెడ్డి. ఇటీవల వెలువడిన గురుకుల నియామక ఫలితాల్లో జెఎల్ పీజీటీ, టీజీటీ ఉద్యోగాల్ని సాధించారు. రావులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రాథమిక విద్య జడ్పీ హై స్కూల్ రావులపల్లి కలాన్‌లో చదువగా ఇంటర్, డిగ్రీ వికారాబాద్ లో పూర్తి చేశాడు. పీజీ (మ్యాథ్స్) ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. తల్లిదండ్రులు భారతమ్మ, గోపాల్ రెడ్డిలు రైతులు. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసిన శ్రీనివాస్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న లక్ష్యం నెరవేరడం తో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా మూడు ఉద్యోగాల్లో జె. ఎల్ (జూనియర్ లెక్చరర్ ) ఎంచుకున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .




## బెజ్జంకి మండలంలోని ఆక్రమణకు గురైన భూమి సర్వే నంబర్ 962 లో సుమారు 31.17 ఎకరాలు.

### ప్రభుత్వ భూమిని గవర్నమెంట్ ఆధీనంలోకి తీసుకున్న బెజ్జంకి తహసిల్దార్ శ్యాం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 1 : చింతకింది వెంకటేశం రేషన్ డీలర్ సంఘం అద్యక్షునిగా ఉండి వారి కుటుంబ సభ్యులయిన చింతకింది శ్రీనివాస్, చింతకింది విజయ, చింతకింది ప్రవీణ్ కుమార్, చెన్న లత, గంగిశెట్టి అరుణ ఎలాంటి ఆదారాలు లేకుండా అస్సైండ్, రికార్డు ఆఫ్ రైట్, రెవిన్యూ చట్టాలను అతిక్రమించి తప్పుడు పత్రాలు తయారు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడి బెజ్జంకి మండలంలోని సర్వే నంబర్ 962 లోని సుమారు 31.17 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఒక్కక్కరు ఐదు ఎకరాలు ఎలాంటి ఆధారాలు లేకుండా పట్టా మార్పు ఉన్నతాదికారులు ఉత్తర్వుల ప్రకారం బెజ్జంకి ఎస్సై కృష్ణ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ లతో కలిసి ప్రభుత్వ భూమిని స్వాధినం చేసుకొని ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై ఒకరిపై మరొకరు ఆరోపణలు ఆపి, ఎండిపోతున్న పంటలను కాపాడాలి

## విలేకరుల సమావేశంలో జూలకంటి




మిర్యాలగూడ, మార్చ్:-1 (వార్త మిర్రర్) : అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం కాదు.. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు కార్మికులు సామాన్య ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారపాలక పక్షాలు ప్రతిపక్షాల పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని చెరువులు కాలువలు ఎండిపోతున్నాయని దాని ఫలితంగా పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టీఎంసీలు నీటిని విడుదల చేయడం సరైన కాదన్నారు ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్న కాపాడలేని ప్రభుత్వం కుడికాలు నీటిని విడుదల చేసుకుంటుంటే ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో తిరుగాలన్నారు. పంటల బీమా అమలు కాకపోవడం నష్టపరిహార%శీ% ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని దానికి సమయం దగ్గర పడుతున్నందున వెంటనే ఆ గ్యారంటీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రెండు పథకాలు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పండు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





భద్రాది కొత్తగూడెం,మార్చి01 వార్త మిర్రర్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు.అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గృహజ్యోతి వినియోగదారులకు జీరో బిల్లులను అందజేసిన పట్టణ కాంగ్రెస్ నేతలు

మిర్యాలగూడ మార్చి:-1 (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ లో గృహజ్యోతి పథకంలో జీరో కరెంటు బిల్లులు వచ్చిన గృహ వినియోగదారులకు బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నూతన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలలో భాగంగా నేటికి నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అన్ని ఎంపీ సీట్లను కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ దేశి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అధిక ధరలతో నిరుపేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని, సామాన్యుడి బ్రతికే భారంగా మారిందని అలాంటి తరుణంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలు చేశారని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ స్కీమ్ లలో నాలుగింటిని ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ కోడిరెక్క ఇంద్ర కుమార్ కోడిరెక్క శౌరి, రెడ్యం నాగిరెడ్డి తిరుపతి రెడ్డి, విద్యుత్ ఎడిఇ కోడిరెక్క రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, లైన్మెన్ సోమాచారి పాల్గొన్నారు.





# సికింద్రాబాద్‌లో బిజేపి విజయ సంకల్ప యాత్ర రోడ్ షో

## రోడ్ షోలో మంత్రి కిషన్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన బిజేపీ శ్రేణులు, ప్రజలు

సికింద్రాబాద్, మార్చి 1 బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్ప యాత్ర రోడ్ షో శుక్రవారం లాలాపేట్, శాంతినగర్, తార్నాక మీదుగా వెళ్ళింది. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, బైకులు, కార్లలో బిజెపి జెండాలతో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రోడ్డు గుండా ప్రజలకు నమస్కరిస్తూ షోలో వెళ్లారు. మంత్రికి స్వాగత స్టేజీలను ఏర్పాటు చేసి పూలు చల్లుతూ స్వాతగం పలికారు. జై మోది జై కిషన్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా నాయకులు వెళ్లారు. లాలాపేట్ అంబేడ్కర్ విగ్రహానికి కిషన్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, నాయకులు పోచయ్య యాదవ్, వీరన్న, శారదమల్లేష్, రవిప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, వెంకటేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, జమ్మికుంట వేణు, రాముపర్మ,రాజు జైన్, సుక్కగణేష్ ముదిరాజ్,ఉ పేందర్ యాదవ్ పాటు పలువురు పాల్గొన్నారు.



# హైకోర్టు ఏజీపీగా మైలారం యాదగిరి

శంకర్‌పల్లి: మార్చి 01 (వార్త మిర్రర్ న్యూస్): హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయ వాది (ఏజీపీ)గా మైలారం యాదగిరిని నియమిస్తూ న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. శంకర్‌పల్లి మండలం శేరిగూడ (కొండకల్) గ్రామానికి చెందిన యాదగిరి హైకోర్టులో 10 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఇతని క్రమశిక్షణను అంకితభావాన్ని గుర్తించిన న్యాయశాఖ అనతి కాలంలోనే హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా (ఏజీపీ)గా నియమించింది. ఏజీపీ నియామకానికి సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎం శ్రీనివాస్, పీ శ్రీహరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామ వాసి ఏజీపీ కావడంతో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శేరి అనంత్ రెడ్డి

శంకర్‌పల్లి: మార్చి 01: (వార్త మిర్రర్ న్యూస్): ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన శేరి అనంత్ రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్.. అనంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాటాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంత రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియమించిన జాతీయ అధ్యక్షుడు దినేష్ సుందరియాల్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర, జాతీయ అధిష్టానానికి, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్, కౌన్సిలర్ రాములు, తౌఫిక్, నాయకులు ప్రశాంత్, మల్లికార్జున్, శ్రీకాంత్ ఉన్నారు.





# జడ్పీ హెచ్ ఎస్ పొల్కం పల్లి లో మాక్ పోలింగ్

## ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహన

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 1 : రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎన్నికల సందడే నెలకొంది. విద్యార్థుల్లో సైతం ఎలక్షన్ల జోష్ పెరిగింది. ఈ తరుణంలో శుక్రవారం మండల పరిధిలో పొల్కంపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి తద్వార ఓటింగ్ విధానంపై అవగాహన కలిపించారు. పాఠశాల ప్రధానోధ్యాయులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సహంగా మాక్ పోలింగ్‌లో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు దీరారు. నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కిం పు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, తదితర అంశాలపై అవగాహన కలిపించారు.ఓటర్లు, అభ్యర్థులుగా, ఎన్నికల అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. మాక్ ఎన్నికల సందర్భంగా పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతవరణం నెలకొంది. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశ్విని, కార్యక్రమన్ని పర్యవేక్షించారు.



# కె.వి రమేష్ రాజుకు కమిటెడ్ సెక్రెటరీ అవార్డు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 1 : ఎన్నో ఏళ్ల నుండి చేస్తున్న సమాజ సేవలను గుర్తించిన లయన్స్ క్లబ్ వారు కె.వి రమేష్ రాజుకు కమిటెడ్ సెక్రటరీ అవార్డు మంగళవారం రాత్రి అందజేశారు. ఇబ్రహీంపట్నంలో నిర్వ హించిన సమావేశంలో లయన్స్ ఇంటర్నేషనల్ 320సీ రీజియన్ చైర్ పర్సన్ లయన్ సాధు శ్యామ్ ప్రసాద్ ఆయనకు ఈ అవార్డు అందజే శారు. ఈ సందర్భంగా రమేష్ రాజు మాట్లాడు తూ తన సేవలను గుర్తించి అవార్డు అంద జేయడం సంతోషంగా ఉందన్నారు. వచ్చిన అవార్డులతో నాకు మరింత బాధ్యత పెరిగిందని, లయన్స్ క్లబ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఇందూరి శ్రీనివాస్, ట్రెజరర్ లయన్ భీంరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యగులకు పే స్కేల్ కొరుతు నల్లబ్యాడ్జిలతో ఆందోళన

మిర్యాలగూడ, మార్చి 1:-( వార్త మిర్రర్) ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ రీజియన్ చైర్మన్ కడియం రమేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డిపో, నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా అపాయింట్ డే పేస్కేల్ విషయమై శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే భాగంలో బ్యాడ్జిలు ధరించి కార్యక్రమం చేశారు. ఫిబ్రవరి 10న రేవంత్ రెడ్డి బాండ్ బకాయిల నిమిత్తమై 280 కోట్లు మంజూరు చేశారని పత్రికల ద్వారా తెలిసినది కానీ ఇంతవరకు ఆ బాండ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లించలేదు బాండ్లు ఆఫీసులో ఇవ్వాలని నోటీస్ బోర్డ్ ద్వారా తెలియపరుస్తున్నారు. కొన్ని రీజన్లో మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి రీజియన్ ఉద్యోగి శాంతియుత వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలు చేసి మన కోర్కెలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కృషి చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉద్యోగులు ఎంతో ప్రయాసపడి సంస్థను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారు. ఈ పరిస్థితులన్నిటిని గమనించి ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలపట్ల సానుకూలంగా స్పందించాలని ఆశిస్తూ కార్యక్రమంలో ఉద్యోగులు ఏడిసి చలసాని నాగేశ్వరరావు, టిఐ బ్రిటిష్ రెడ్డి, సేఫ్టీ వార్డెన్ టిఎస్ రెడ్డి, డ్రైవర్లు కేవై రెడ్డి, జనార్ధన్, తిప్పర్తిరెడ్డి, కేయన్ రావు, చిల్లేపల్లి రెడ్డి, కండక్టర్లు పారిజాత, సైదమ్మ, స్రవంతి, కనకయ్య, నకిరేకల్ సైదులు, చిల్లేపల్లి సోమయ్య, పేరం రోశయ్య, కడియం రమేష్, గ్యారేజీ ఉద్యోగులు పల్లె సుదర్శన్, గణేష్ పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు కరాటే దోహదం: సినీనటుడు సుమన్

మిర్యాలగూడ, మార్చి 1:-( వార్త మిర్రర్) ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ అకాడమీ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు, మహిళలు కరాటే నేర్చుకున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరిక దారుఢయానికి దోహదపడుతుందన్నారు. దీనివలన ధైర్యం పెరుగుతుందని, ఎంతటి సమస్య, ప్రమాదం వచ్చిన పరిష్కరించుకొనే ధైర్యం ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన పేద విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా కుల, మతాలకతీతంగా నడవాలని కులాల చిచ్చుపెట్టి ప్రజల్లో వైషమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటివరకు 800 సినిమాల్లో నటించానని తెలుగులో 100 సినిమాలు పూర్తి చేశానని చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బి.సైదులు, కృష్ణ నాయక్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి



మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : ఈ నెల 4 న ఆదిలాబాద్ లో నిర్వహించు విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారని,ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి కోరారు.శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభ మార్చి 4న ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే బహిరంగ సభకు ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆదరించి, ఓటు వేసి,నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానమంత్రి చేసి, దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు,నాయకులు రొడ్డ మోహన్,ఎండి పాషా,మురుమురు రమేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్,రాం కిష్టయ్య, శనిగారం సతీష్ లు పాల్గొన్నారు.

# ఏసిఎంఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ ఉషరాణికి ఘన సన్మానం



మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషారాణి డివైసి ఎంఓ నుండి ఏసిఎంఓ గా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో ఐఎన్టియుసి, ఏఐటీయూసి నాయకులు ఆమె ను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, బత్తుల వేణు, హేనుమండ్ల రాజేందర్ ప్రసాద్, కలమండ స్వామి, గాజుల భూమయ్య, రవి, సురేష్ ,ఏఐటియుసి నాయకులు ముస్కె సమ్మయ్య,ఎస్కె బాజి సైదా, కొట్టే కిషన్ రావు, ఎండి అక్బర్ అలీ,ఇప్పకాయల లింగయ్య, ఆంజనేయులు, శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమానాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, మోతు లచ్చన్న,భట్టు నాగేందర్ లు పాల్గొన్నారు.



## భువనగిరి ఎంఎన్ఆర్ గార్డెన్లో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదినోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి ప్రధాత నిరంతరం ప్రజా సేవకై పరితపించే మన నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యులు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలను తేదీ:02-03-2024, శనివారం రోజున ఉదయం: 10 గంటలకు భువనగిరి పట్టణ కేంద్రం లోని ఎంఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేయడం జరిగింది. కావున రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు, అన్ని మోర్చల అధ్యక్ష కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులు అన్ని గ్రామాల బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆత్మకూరు(ఎం) మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి కోరారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో మేను ప్రకారం పౌష్టికాహారం అందించాలి: కానుగంటి శ్రీశైలం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అంగన్వాడి 1 మరియు 2 కేంద్రాలను శుక్రవారం రోజున మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం సందర్శించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం సరైన విధంగా అందేలా చూడాలని అలాగే పిల్లలను తూకం వేయడం జరిగింది. అలాగే మేను ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆయన అన్నారు. ఏఎన్ఎం మమత మాట్లాడుతూ ఈనెల 3 నుండి ఆరో తారీకు వరకు జరిగేటటువంటి పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. అంగన్వాడి టీచర్ ధనమ్మ, ఆశా వర్కర్లు భాగ్యమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ ప్రక్కడించడం హర్షణీయం

### యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి : రాచకొండ రమేష్ బాబు

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 01( వార్త మిర్రర్ ): కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి వచ్చిన 83 రోజులోనే ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 11,062 పోస్టులు భర్తీ చేయడానికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు శుక్రవారం పత్రిక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశాను. పది సంవత్సరం లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 5089 పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల లోపే 11,062 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది అని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియెయోగం చేసుకోవాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల కు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.

## ఎస్ఐ జగన్ని కలిసిన ఉప్పలపెల్లి బాలక్రిష్ణ




సంస్థాన్ నారాయణపూర్, మార్చ్01( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగన్ ని శుక్రవారం రోజున ఉప్పలపెల్లి బాలక్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ శాంతిభద్రతలు కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ6 న్యూస్ నారాయణపూర్ మండల రిపోర్టర్ వలిగొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గల పలు కాంగ్రెస్ కుటుంబాలను ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రాత్రి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య తల్లి మల్లమ్మ, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దానబోయిన నవీన్ మాతృ మూర్తి నర్సమ్మ, దేవరుప్పల శ్రీను కూతురు శ్రావ్య ఇటీవల మరణించడంతో వారిని కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు. ఆ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందని బరోసా కల్పించారు.మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు సూధన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మెన్ శంకర్ నాయక్, నాయకులు భాస్కర్ రెడ్డి, రాజారాం నాయక్, భాస్కర్ నాయక్, మల్లేశం, బాలయ్య, ఐలయ్య, చంద్రయ్య, బోందయ్య, కిషన్, పరమేష్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా చేనేత శ్రేయస్సు కోసం భారత్ భూమి ప్రారంభం



సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 01( వార్త మిర్రర్ ): చేనేత కార్మికుల శ్రేయస్సు కొరకు, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా, భారత్ టెక్స్, టైల్స్ -2024 ను, న్యూఢిల్లీలోని, భారత్ భూమి (ప్రగతి భవన్), యశో భూమిలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది.కార్యక్రమంలో ప్రపంచంలో 50 పైగా దేశాలు, పాల్గొన్న, పారిశ్రామికవేత్తలు, చేనేత పారిశ్రామికవేత్తలు, కాన్ఫరెన్స్, ఈవెంట్, ఎగ్జిబిషన్, ప్రోగ్రాం, హాజరైన. యాదాద్రి భువనగిరి జిల్లా, చేనేత పారిశ్రామికులు, చేనేత నాయకులు పాల్గొన్నారు.భీమనపల్లి సుదర్శన్, చౌటుప్పల్. వంగరి రఘు,సంస్థాన్ నారాయణపూర్ బొమ్మ కృష్ణమూర్తి, వలిగొండ, కస్తూరి శివకుమార్, భువనగిరి, పెండెం భవనా ఋషి, రామన్నపేట,మండలాలు చెందిన చేనేత నాయకులు పాల్గొన్నారు.



## కూరెళ్ళలో మృతురాలు వడ్డెబోయిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డెబోయిన లక్ష్మమ్మ మరణించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 10,000/-ల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ యాదవ్, బ్యాంకు డైరెక్టర్ నార్కట్పల్లి మల్లమ్మ, సీఈవో యాస కిరణ్ రెడ్డి,ఎ.భిక్షం,ఎండి మౌలానా, జీ. శ్రీనివాస్ ,బి వెంకటయ్య,బి. ఎల్లయ్య, ఎం .వెంకటేష్, ఎం.రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతోనే మానవ మనుగడ



మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : నూతన ఆవిష్కరణలతోనే మానవ జీవనం మనుగడ సాగిస్తూ, దినదినం అభివృద్ధి చెందుతుందని డిఇఓ ఎస్ యాదయ్య, ఎంఇఓ జాడి పోచయ్య లు అన్నారు.పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికను అందజేశారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించగా, పలు ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈసందర్భంగా డిఇఓ యాదయ్య, ఎంఇఓ పోచయ్య లు మాట్లాడుతూ, జీవన పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన ఘట్టంగా పేర్కొనబడే అగ్నిని ఆవిష్కరించడం వలన మానవ జీవనం పరిణామం క్రమంలో కీలకమైన మలుపు తిరిగిందని వివరించారు. విద్యార్థి దశలోనే నూతన ఆవిష్కరణల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేలా, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాకు మంచి పేరు కలదని, జిల్లా నుండి ఎంతోమంది విద్యార్థులు జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొని, తన నైపుణ్యాన్ని,సృజనాత్మకతను ప్రదర్శించారని తెలిపారు.వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని,వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు.ఈప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతలే అని తెలిపారు.ఈ కార్యక్రమానికి పొన్నారం పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, రాంపాల్ రెడ్డి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం హయ్యర్, ప్రైమరీ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. హయ్యర్ విభాగంలో సోలార్ షిప్ ప్రాజెక్టు గాను విద్యార్థులు రిషి, రాము లకు మొదటి బహుమతి లభించగా,చంద్రయాన్ 3 ప్రాజెక్టు గాను హర్షిత, సోనీ లకు ద్వితీయ బహుమతి, అదేవిధంగా ఆర్గానిక్ వ్యవసాయం ప్రదర్శనకు గాను లాస్య,సుదీక్ష లకు తృతీయ బహుమతి అందుకున్నారు. అదేవిధంగా ప్రైమరీ విభాగంలో గాలి బరువును నిరూపించే ప్రదర్శనకు గాను శరణ్య, దుర్గశ్రీ లు మొదటి బహుమతిని అందుకోగా, నీటిని శుద్ధిని చేసే ప్రదర్శన గాను హశ్విత్, ప్రణయ్,రిషి లకు ద్వితీయ బహుమతి, అదే విధంగా కప్ప జీవన పరిణామ క్రమ ప్రదర్శనకు గాను సాయి వినాయన్,విహానిక లు తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే భువనేశ్వరి ఎన్జీవో, కరస్పాండెంట్ కె దేవరాజ్ మాధవన్ ఎన్జీవో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న శిక్షణలను స్థానిక యువత సద్వినియోగం చేసుకొని,స్వయం ఉపాధి పొందాలని ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడత రెండు కోర్సులను పూర్తి చేసుకున్న యువతకు శుక్రవారం ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడతగా 21 మందితో డ్రోన్ టెక్నీషియన్ ట్రైనింగ్, 30 మందితో సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ రెండు ట్రేనింగ్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శిక్షణను విజయవంతంగా ముగించుకున్న యువత స్వయంకృషితో స్వయం ఉపాధి పొందాలని సూచించారు. రెండు వారాలలో డ్రోన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులు ముగించుకున్న అభ్యర్థులను అభినందించారు.వీరి లాగే స్థానిక యువత స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జ్, జివిటిసి మేనేజర్ శంకర్, జివిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ జయంత్, పాల్, తేజ, డ్రోన్ టెక్నీషియన్ ఫ్యాకల్టీ సందీప్, జివిటిసి సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# వీఎన్రెడ్డినగర్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

కాప్రా వార్త మిర్రర్ మార్చ్01:స్వస్తి శ్రీ శోభాకృత్ నామ సంవత్సర మాఘ బహుళ ఏకాదశి ఆరవ తేదీ బుధవారం నుంచి ఎనిమిదవ తేదీ శుక్రవారం మహాశివరాత్రి వరకు వీఎన్ రెడ్డినగర్ కాలనీలో వేంచేసి ఉన్న పార్వతీ పరమేశ్వర స్వామి వార్ల ఆలయవార్షికోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించినట్లు ఉప్పల యాదగిరి రెడ్డి తెలిపారు.ఈ ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని బుధవారం రోజు సాయంకాలం 6 గంటల నుండి అఖండ దీపారాధన,పుణ్యావచనం ఋత్విక్కరణం, రక్షాబంధనం, శ్రీ మహాగణపతి పూజ,అంకురార్పణం,ఏడవ తేదీ గురువారంలిఉదయం 8 గంటల నుండి శ్రీ మహాగణపతి పూజ,పుణ్యా వచనం,నవగ్రహ హెూమం, రుద్ర హెూమం, రుద్రాభిషేకము, సాయంకాలం 7 గంటలకు మహిళలచే సామూ హిక లలితా సహస్రనామ కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎనిమిదవ తేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరిం చుకొని ఆలయంలో ఉదయం 4 గంటల నుండి విశేష రుద్రాభి షేకాలు, అర్చనలు, భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని అన్నారు.రాత్రి 7 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం, లింగోద్భవం సమయం రాత్రి 12 గంటలకు రుద్రాభిషేకం జరుగుతుందని తెలిపారు. భక్త మహాశయులు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ శివపార్వతుల తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

## వర్గీకరణ సాధనే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి.

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మదిలేటి మాదిగ

వార్త మిర్ర శంషాబాద్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకుడు మదిలేటి మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం లో భాగంగా శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ " జాతి అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ది చెందడానికి మరో మార్గం లేదు కనుక రాజీలేకుండ పోరాటం చేస్తున్నామని అన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం,నిర్లక్షం,ద్రోహం వల్లనే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల శ్రమ,లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకం వల్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రసుతం అంతిమ దశకు చేరుకుందని అన్నారు. సుప్రీం కోర్టులో జరిగిన విచారణ అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామని అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలని అన్నారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని,చరిత్రలో



చిరస్మణీయులుగా చిరకాల కీర్తించబడుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న కేశవ్, రాచమల్ల యాదగిరి, చిట్టిబాబు, అంబేద్కర్, రత్నం, షేక్ వాలి, తదితరులు పాల్గొన్నారు

# ఓయూలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

## మహోత్మ జ్యోతిబాపూలే దృక్పథం

## సమకాలీన ఆవశ్యకత అనే అంశంపై జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : "మహాత్మా జ్యోతిబా పూలే దృక్పథం – సమకాలీన ఆవశ్యకత" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జ్యోతిబా పూలే పరిశోధనా కేంద్రం లో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. హర్యానాలోని కురుక్షేత్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం అండ్ మహాత్మా జ్యోతిబా పూలే చైర్ ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్ తో కలిసి ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఓయూ జ్యోతిబా పూలే పరిశోధనా కెంద్రం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ముఖ్య వక్తగా హాజరైన కురుక్షేత్ర విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్ మాట్లాడుతూ.... 19వ శతాబ్దపు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే ఆచరించి... ప్రచారం చేసిన "సత్య, ధర్మ" తత్వశాస్త్రాన్ని వివరంగా పంచుకున్నారు. పూలే మతపరమైన దృక్కోణాలు, సమకాలీన స్థితిగతులను వెల్లడించారు. ఆ తర్వాత కాలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీపై పూలే ప్రభావాలను వివరించారు. జ్యోతిబా పూలే యొక్క "సత్య ధర్మం" తత్వశాస్త్రం... సత్యం, న్యాయం, సమానత్వం, విద్య, సామాజిక సంస్కరణల పట్ల అతని అచంచలమైన నిబద్ధత.... భారతదేశ సామాజిక, మేధో చరిత్రలో మహోన్నత వ్యక్తిగా నిలిపిందని అన్నారు. ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ డి. రవిందర్ యాదవ్ మాట్లాడుతూ.... సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన చారిత్రక సందర్భాల గురించి వివరించారు. జ్యోతిబా పూలే లాంటి మహనీయుల వల్లే.... నేటి సమాజంలో వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనుభవిస్తున్నామని అన్నారు. నేటికీ ఓబీసీ పేరుతో వెనకబడిన వర్గాలుగా పేర్కొనటం మానసికంగా వెనకబడిన వారిగా ముద్ర వేయటమేనని వెల్లడించారు. ఊహించలేని భవిష్యత్తు వైపు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సామాజిక శాస్త్రవేత్తల పాత్ర ఎనలేనిదని నొక్కి



చెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యా నాయక్ పాల్గొన్నారు. ఎంజెపి ఆర్ సి అండ్ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు సెమినార్‌కు కన్వీనర్‌గా స్వాగతోపన్యాసం చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే లోతైన భావజాలాలను పరిశోధించడం, ఆధునిక సామాజిక–రాజకీయ దృశ్యాలలో వాటి ప్రతిధ్వనిని అన్వేషించడం ఈ సెమినార్ లక్ష్యం అని వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసెర్చ్ అండ్ రిసోర్స్ సెంటర్( బిఆర్ ఏఆర్ సి) ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మంగు నాయక్ అండ్ మైనారిటీల డైరెక్టర్ డాక్టర్ సయ్యదా అజీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు ప్రొఫెసర్ నగేష్, ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, ప్రొఫెసర్ సాయిలు, ప్రొఫెసర్ నర్సిములు, ప్రిన్సిపాల్స్, డీన్స్, రీసెర్చ్ స్కాలర్లు, డెబ్బై ఎనిమిది మంది ప్రతినిధులు, భారతదేశం అంతటా వివిధ రాష్ట్రాల నుండి పేపర్ ప్రజెంటర్లు పాల్గొన్నారు.



## నేను నల్లగొండలో రిజైన్ చేస్తా కేటీఆర్ సిరిసిల్లలో రిజైన్ చేయాలి

### కేటీఆర్ కు సవాల్ విసిరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నేను నల్లగొండలో రిజైన్ చేస్తా–కేటీఆర్ నువ్వు సిరిసిల్లలో రిజైన్ చేయాలి..నేను సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్తా..ఇక కారు షెడ్డు మూసుకోవాలి అంతే. అన్నారు కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తా అని కేసీఆర్ ప్రకటన చేస్తారా..?నేను సిరిసిల్లలో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. కేటీఆర్ కు టెక్నీకల్ నాలెడ్జి లేదు..కేటీఆర్ ఒక చిన్న పిలగాడు–నా స్థాయి కేటీఆర్ ది కాదు కేసిఆర్ ది..కేటీఆర్ కు క్యారెక్టర్ లేదు..కానీ లక్షల కోట్లు మాత్రం ఉన్నాయి.. నాకు క్యారెక్టర్ ఉంది..కానీ నా దగ్గర డబ్బులు లేవు..కేటీఆర్ సిరిసిల్లలో 200 కోట్లు ఖర్చు చేసి 30వేల తో గెలుసడా.?నేనైతే అలా గెలిస్తే రాజీనామా చేసేవాన్ని...మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





## కరాటే లో ప్రతిభ చాటిన సిరిపురం పాఠశాల బాలికలు

నడిగూడెం, మార్చి,01(వార్త మిర్రర్) కరాటే పోటీల్లో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమర్తి శౌరి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ భవన్ నందు ఉమ్మడి జిల్లా పాఠశాలల స్థాయిలో బాలికలకు నిర్వహించిన కరాటే పోటీలలో మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు ఐదుగురు ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన బాలికలకు ప్రముఖ సినీ హీరో కరాటే కింగ్ డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,కరాటే బెల్టులు అందుకున్నారు.ప్రతిభ చాటిన బాలికలను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందిం చారు. సుమన్ షాటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మీర్జా షాకీర్ అలీబేగ్,కరాటే మాస్టర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు...



## నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

### 4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా.

### కూచిమల్ల నాగేష్ మాల మహానాడు మండలఉపాధ్యక్షులు.

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 1 : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది నిరుద్యోగ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 4 లక్షల మంది అభ్యర్థులకు 11,062 పోస్టులు మాత్రమే నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఇది అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. ఎన్నికల సమయంలో 25 వేల నుండి 30 వేల పోస్టులతో డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పి 11062 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి ఇదిగో మెగా డీఎస్సీ! అదిగో మెగా డీఎస్సీ! అని నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. నిరుద్యోగుల పుణ్యమా అని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనినిరుద్యోగులను కాంగ్రెస్ కూడ నిలువు దోపిడి చేయాలని చుస్తుందని నిరుద్యోగులు అందరూ మీ పాలనను గమనిస్తున్నారని అన్నారు.మేము అధికారంలోకి వస్తే ఉద్యోగ ధరకాస్తు ఫీజులు తక్కువ చేస్తామన్నారని,మరి నేడు డీఎస్సీ అప్లికేషన్ ఫీజు తగ్గించి,పోస్టుల సంఖ్య పెంచాలని కోరారు.

## ఉద్యోగం సాధించాలనే సంకల్పం ముందు ఓడిన పేదరికం

### కోచింగ్ లేకుండానే... నాలుగు ఉద్యోగాలు సాధించిన యువతి



నడిగూడెం, మార్చి,01(వార్త మిర్రర్) : చదువుకోవాలనే పట్టుదల, ఉద్యోగం సాదించాలనే తపన ముందు పేదరికం చిన్నబోయింది. కష్ట పడి ఒక్కటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించింది ఓ యువతి మండల కేంద్రం లోని రామాపురం గ్రామానికి చెందిన మందుల ఈదయ్య, సుశీల దంపతుల చిన్న కుమార్తె మంగమ్మ స్టోరీ ఇది తల్లిదండ్రులు కలను సాకారం చేయాలనే సంకల్పం దాని కోసం మూడేళ్లు నిర్విరామంగా కష్ట పడి గత సంవత్సరం నిర్వహించిన కేజివిబి పరీక్షలో పీజీటీ ఉద్యోగం సాధించడం తో పాటు, గురుకుల ఉపాధ్యాయుల నియామక ఫలితాలలో పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చర్ ఉద్యోగాలు సాధించి గ్రామ ప్రజల చేత ఔరా అనిపించుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె పత్రిక ప్రకటన లో ఆమె మాట్లాడుతూ... ఉద్యోగం సాదించాలనే ఏకైక లక్ష్యం తో ఎలాంటి కోచింగ్ కు వెళ్లకుండా హైదరాబాద్ లో రూమ్ లోనే పుస్తకాలతో కుస్తీ పట్టడం తో ఈ ఉద్యోగాలు సాదించానని, సాధించాలనే లక్ష్యం ఉంటే ఎలాంటి విజయాన్నైనా సాధించవచ్చని అన్నారు.10 సంవత్సరాల క్రితమే నా తండ్రి మరణించిన మా అమ్మ, అక్క ల సహకారం, అన్నయ్య, ఫ్రెండ్స్, బంధువుల సూచనలే నా విజయానికి కారణాలు అన్నారు.





## గ్రామాల్లో నడుస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 1: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కోరటికల్, పల్లెపహాడు, ఆత్మకూరు గ్రామపంచా యతీల లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను శుక్రవారం రోజున ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ కూలీలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీలలోని నర్సరీలను సందర్శిం చి, ఎండల నుండి మొక్కల సంరక్షణకు షేడ్ నెట్స్ వేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. నర్సరీలలోని మొక్కలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గదర్శకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ)జూలూరు పద్మావతి,ఏపీఓ బోడిగే రమేష్, పంచాయతీ కార్యదర్శులు, టిఏ,ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో ఘనంగా నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి బర్త్ డే వేడుకలు

### పలువురు డిప్యూటీ మేయర్ కు శుభాకాంక్షలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : తార్నాక లోని నగర డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి నాయకులు కార్యకర్తల మధ్యన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకును కట్ చేసి ఆమెకు బర్త్ డే విషెస్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, శ్రేయాభిలాషులు, మరియు సహాయక సిబ్బంది పాల్గోని అమెకు శుభకాంక్షలు తెలిపారు.

## తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు

### కాంగ్రెస్ క్యాడర్ ను కన్ఫ్యూజ్ చేసే కుట్ర : కెఎల్ఆర్



మహేశ్వరం వార్త మిర్రర్ మార్చ్ 1 : తప్పుడు వార్తలతో తనపై బురదజల్లె కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు. కొంతమంది కావాలని గోబెల్స్ ప్రచారంతో పబ్బం గడుపుకుంటే.. న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు కేఎల్ఆర్. చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నామని ఆయన పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఇది సహించలేక బీఆర్ఎస్ – బీజేపీ కుమ్మక్కు రాజకీయాలకు తెర తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కెఎల్ఆర్.

## అవినీతి అధికారులపై కేఎల్ఆర్ ఆగ్రహం

### ACBకి పట్టించిన వారికి రూ. లక్షా బహుమతి

### మున్సిపల్, పోలీస్, రెవెన్యూ అధికారులపై నిఘా



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్ 1 : అవినీతికి పాల్పడిన అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖలో పని చేస్తున్న కొంతమంది అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని కేఎల్ఆర్ దృష్టికి తీసుకొచ్చారు కాంగ్రెస్ నాయకులు. దీనిపై స్పందించిన కేఎల్ఆర్... అవినీతి అధికారులను ACBకి పట్టిస్తే కెఎల్ఆర్ ట్రస్ట్ నుంచి రూ. లక్షా బహుమతి ఇస్తామని బహిరంగ ప్రకటన చేశారు. వచ్చే ప్రజలు, లబ్ధిదారులకు పారదర్శకంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు కేఎల్ఆర్.



## ఘనంగా ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్ కుమార్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఆర్ .సంపత్ కుమార్ పదవి విరమణ వీడ్కోలు సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్స్ ప్రొఫెసర్ సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సుదీర్ఘంగా డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో సేవలందించి విద్యార్థులను తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాములు, హెచ్ ఓ డి డాక్టర్ సుధ, డివోఎస్ చైర్మన్ స్మిత, డైరెక్టర్ ప్రొఫెసర్ జాంగిర్, డాక్టర్ సమున్నత డాక్టర్ సాగర్ తో పాటు పలువురు రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





## రేషన్ దుకాణాలు సందర్శించిన పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలంలోని ప్రభుత్వ చౌక దురాల దుకాణం 1 మరియు 3,4 లను జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు సందర్శించారు జిల్లాలోని అందరు రేషన్ దుకాణాలు ఈరోజు నుంచి ఓపెన్ చేసేసి కార్డుదారులకు రేషన్ సరఫరా చేయవలసిందిగా రేషన్ డీలర్లు ను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రేషన్ దుకాణాల్లో పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసేటటువంటి డీలర్ ఉన్నటయితే వారి యొక్క ఆథరైజేషన్ క్యాన్సిల్ చేయడం కాకుండా వాళ్ళపై క్రిమినల్ కేసులు నమోదు చేయటం జరుగుతుంది అని ఆదేశించారు. కాటుదారులు అందరు కూడా బియ్యాన్ని సక్రమంగా తీసుకొని వెళ్లవలసిందిగా ఎక్కడ కూడా పీడీస్ బియ్యం అమ్మవద్దని కాటుదారులకు సూచనలు చేశారు . ఈ నెలలో 31.03.2024 నాటికి ఆథరేషన్ గడువు ముగిసే డీలర్లులు ఆథరైజేషన్ రెన్యువల్ చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు

# ప్రవీణ్ ఐపిఎస్ సినిమా ఉచితంగా చూడండి

## బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్




నాంపల్లి, మార్చ్ 01( వార్త మిర్రర్) : నాంపల్లి మండల కేంద్రములోని ప్రవీణ్ ఐపిఎస్ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి విద్యాభ్యాసం నుంచి ఐపీఎస్ అడిషనల్ డీజీపీ స్థాయి వరకు ఈ రకంగా ఉన్నత స్థాయిలో చదువుకున్నాడు దాని ఆధారంగా ప్రవీణ్ ఐపీఎస్ అని సినిమాను చిత్రీకరించడం జరిగింది. ఒక మారుమూల గ్రామంలో పుట్టినటువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఉన్నత స్థాయిలో చదివి, అందనంత ఎత్తుకు ఎదగాలని ఒక సంకల్పంతోని తను రాష్ట్ర ఉన్నత స్థాయిలో పోలీస్ ఆఫీసర్ గా తన సేవలు సుదీర్ఘకాలంగా ఈ రాష్ట్రానికి అందించడం జరిగింది. అలాంటి విద్యను చదివి ఐపీఎస్ స్థాయిలో ఉద్యోగం చేయడం గర్వకారణమని అన్నారు. తన జీవితంలో బాల్యం నుంచి ఉద్యోగం, ప్రస్తుత రాజకీయ జీవితం ఆధారంగా తీసినటువంటి ప్రవీణ్ ఐపిఎస్ సినిమా అని అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో విజయలక్ష్మి థియేటర్లో ప్రవీణ్ ఐపీఎస్ అనే సినిమాను ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ ఆ ఉచిత సినిమాను చూడవలసిందిగా కోరుతూ నాంపల్లి మండల ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శిలు పల్లేటి వినోద్, బుషిపక మాణిక్యం, చండూరు మండల అధ్యక్షులు నల్లగంటి మల్లేష్, బివిఎఫ్ కన్వీనర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలి

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 1 : మార్చి 11న జరిగే ఉద్యమకారుల రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతున్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్,ఉద్యమకారుల రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులోని సుందర య్య విజ్ఞాన భవనంలో జరుగుతుంది. రామన్నపేట మండలం ఉద్యమకారులందరూ హాజరుకాగలరని మనవి,ఉద్యమకారులకు 25,000/వేల రూపాయల పింఛన్ 250చదరపుగజలస్థలము ఇవ్వాలని కోరారు, అదేవిధంగా లక్ష్మాపురం గ్రామం నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నఉద్యమకారుడు గడ్డం స్వామి సంతాప సభ రేపు అనగా 2/3/2024 శనివారం రోజున వారి స్వగ్రామమైన లక్ష్మాపురంలో జరుగును.తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు కోనూరు శ్రీనివాస్ గౌడ్ సురవి స్వామి 70 సంవత్సరాల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల రక్షణపై శ్రద్ధ చూపని యాజమాన్యం

## ఎస్సిడబ్ల్యూయు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ



మందమర్రి మార్చి 1: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిపై చూపెడుతున్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై చూపించడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసి)బ్రాంచ్ కార్యదర్శి కార్పొరేట్ చర్చలు కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిని ఆయన సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో రూఫ్ బోల్టర్ యంత్రాలు సరిగ్గా పనిచేయడం లేదని కార్మికులకు చేతి గ్లౌజులు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు.యాజమాన్యం కార్మికుల రక్షణ కొరకు వాడే ప్రతి వస్తువు కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.సింగరేణికి లాభాలు రావడానికి కారణమైన కార్మికుల రక్షణ కోసం యాజమాన్యం రక్షణ పనిముట్లు,రక్షణ పరికరాలు అందించి, కార్మికులకు ప్రాణహాని లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యానిదే అని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్,గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్,నాయకులు గుమ్మడి సంపత్, జవ్వాజి శ్రీనివాస్, మారం రాజు, తేజావత్ రాంబాబు పాల్గొన్నారు.



## తాపీ మేస్త్రి ల నూతన కమిటీ ఎన్నిక

### పట్టణ అధ్యక్షుడిగా మల్ల బీరప్ప

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 1 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున శ్రీ వెంకటేశ్వర తాపీ మేస్త్రీల యూనియన్ అసోసియేషన్ వలిగొండ పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు సింగారపు వెంకటేశం ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా మల్ల బీరప్ప ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శంకర్ ఉపాధ్యక్షులుగా బూడిదనరసింహ,ఈ తాప శీను వాసు అంకిరెడ్డి దేవరాజు ఇట్ట పోయిన నరసింహ కోశాధికారిగా పోలేపాక నరసింహఎన్నికయ్యారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య శ్యామల సత్తయ్య మాల్గ కుమార్ మైసళ్ళ నరసింహ శ్యామల మల్లేశం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనే మాదిగ అమరులకు నిజమైన నివాళి

## "యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం రోజున ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని సమత వాది మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ "మాదిగ అమరుల చిత్రపటానికి" పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ " జాతి అస్థిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లప్పుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు కనుక రాజీలేకుండ పోరాటం చేస్తున్నామని అన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం ,నిర్లక్ష్యం ,ద్రోహం వల్లనే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల శ్రమ,లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకం వల్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రసుతం అంతిమ దశకు చేరుకుందని అన్నారు. సుప్రీం కోర్టులో జరిగిన విచారణ అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామని అన్నారు. మాదిగ అమరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలని అన్నారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని, చరిత్రలో చిరస్మణీయులుగా చిరకాల కీర్తించబడుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,యం యస్ పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గంధమల్ల మనోజ్ మాదిగ,మహాజన నాయకులు గుమ్మిడెల్లి రమేష్,సీనియర్ నాయకులు సంగి నవీన్ మాదిగ, బండారి శివ శంకర్ మాదిగ, బండారి శివ కేశవ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యోగ అంటేనే ఒక శక్తి -ప్రతి మనిషి ఆ శక్తిని తనలో పెంచుకోవాలి.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తన దినచర్యలో వ్యాయామం , యోగ, తప్పనిసరిగా చేసుకోవాలి అయితే వ్యాయామములో అనేక రకాలు ఉన్నప్పటికీ అందులోను అహ్లాదకరమైన వాతావరణం లో చేస్తే ఆరోగ్యంగా ఉండగలుగుతాము యోగ అంటేనే ఒక శక్తి ప్రతి మనిషి ఆ శక్తిని తనలో దాచుకోగలిగితే వారంతా ఆరోగ్యవంతుడు మరెవరు ఉండరు ఎటువంటి మందులు లేకుండానే యోగాతో శరీరాన్ని జబ్బుల భారీ నుండి కాపాడుకోవచ్చని అంటున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగ, ప్రతి రోజు ఒక దినచర్యగా మార్చుకోవాలని సూచిస్తున్నారు



## ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : అమరుల త్యాగాలు మరువలేనివి... మాదిగ మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించడం కొరకు పోరాటం చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి వెలకట్టలేనివి అని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ శుక్రవారం రోజు మండల కేంద్రంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అమరుల త్యాగాలు వృధా కాకుండా వారి ఆశయం దిశగా పనిచేసి వర్గీకరణ సాధిస్తామని అన్నారు. కొంపెల్లి వెంకట్, మేడి శీను, వస్తుపుల ఎల్లయ్య, మేడి చంద్రయ్య, కొంగరి రామచంద్రయ్య, మేడి యాదయ్య, కానుకుంట్ల రామ నరసయ్య, కొంగరి నరసింహ, కూరెల్ల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది

### ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు వస్తుపుల స్వామి మాదిగ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ (ఏ బి సి డి )విభజించాలని మాదిగ జాతి కోసం అమరులు అయినటువంటి మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు మందుల పరశురాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథులు మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్, ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కుమ్మరి కుంట్ల గణేష్, మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు వస్తుపుల స్వామి మాదిగ హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మీ మరణం మీ త్యాగం మాదిగ జాతి ఎన్నటికీ మరువలేము ఎస్సీ వర్గీకరణ సాధించి మీకు అంకితం చేస్తాం మీ త్యాగం వృధా కాదు రేపటి తరానికి సైనికులుగా పనిచేస్తామని వారికి జోహార్లతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు పంది రవీందర్ మాదిగ, మహిళా మండల అధ్యక్షురాలు పోలేపాక సుశీల, ముస్తాలపల్లి కృష్ణ మాదిగ, మందుల కిష్టయ్య, కదిరే నవీన్ మాదిగ ,పాండు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చలో మేడిగడ్డ కార్యక్రమంలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా ఆయన మేడిగడ్డ బ్యారేజీని బిఆర్ఎస్ కార్యానిర్వహకాధ్యక్షుడు కెటిఆర్ మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.



## బిజెపి జిల్లా సెక్రెటరీ కి ఘన సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 1 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన కొప్పుల యాదిరెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రెటరీ గా నూతనంగా నియమితులైన సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల శాఖ తరపునమండలకార్యాలయంలో వారినీ ఘనంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,దంతూరి సత్తయ్య కణతాల అశోక్ రెడ్డి మైసోల్ల మచ్చగిరి,రాములు, బచ్చుశ్రీనివాస్,దయ్యాల వెంకటేశం,అపిషెట్టి సంతోష్,డోగిపర్తి సంతోష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రేగురి అమరేందర్ , బుంగమట్ల మహేష్ ,భాషవాడ బిక్షపతి,నరేష్, కుంభం మహేష్,గోగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దయా హృదయులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు చందు తండ్రి నర్సింహా (23) వృత్తి రిత్యా ట్రాక్టర్ డ్రైవర్ మృతుడికి భార్య కుమార్తె (2). కాగా గురువారం రోజు( తేదీ 29/02/2024 )సాయంత్రం ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పల్టీ కొట్టి మరణించడం అందరికీ తెలిసిందే మృతుడి కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఏనుగు వెంకటనారాయణ రెడ్డి రూ..5000 , ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి రూ..5000 సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ కోరే బిక్షపతి బుడిగె వెంకన్న గంగారపు చంద్రయ్య మరియు గ్రామ పెద్దలు యువజన సంఘనాయకులు యువకులు పాల్గొన్నారు.



## విద్యుత్తుగాతాని గుర్రై చికిత్స పొందిన వారిని పరామర్శించిన ప్రభుత్వ విప్ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మండలం రఘునాథపురం గ్రామంలో శుక్రవారం రోజున ఇటీవల 11కెవి లైన్ షాట్ కొట్టి ప్రమాదానికి గురిచేంది తగు చికిత్స పొందిన వారిని పరామర్శించారు. మరియు రామాలయం వెనుక వీధిలో 11కెవి లైన్ ఇండ్లపై నుంచి వున్నందున లైన్ ని వెంటనే మార్చేవిధంగా ట్రాన్స్కో డీఈ మరియు ఏఈలతో మాట్లాడి వెంటనే 11 కెవి లైన్ మార్చాలని ఆదేశించారు. కావలసిన నిధులు స్వంత నిధులతో నిర్మాణం చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు.





## అందాల రాశి యవ్వన శిరులు

రాశి ఖన్నా నటించిన 'యోధా' మార్చిలో విడుదలకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్ ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించాయి. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన కథానాయికగా నటించింది. ప్రస్తుతం రాశీ యోధ ప్రచారంలో బిజీగా ఉంది. ఇంతలోనే రాశీ ఖన్నా రెడ్ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. యోధ ట్రైలర్ లాంచ్ వేడుకకు విచ్చేసిన రాశీ రెడ్ హాట్ ఫ్రాక్‌లో సెంటరాఫ్ అట్రాక్షన్ గా మారింది. రాశీ మచ్చ లేని సౌందర్యం అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఇంతకుముందు నీలి రంగు ఫ్రాక్ లో కనిపించిన రాశీ ఇప్పుడు ఎరుపు రంగు ఫ్రాక్ లో అంతకుమించి బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి. యోధా కోసం ఎదురుచూపులు పెరుగుతున్నాయనడానికి రాశీ ఈ లుక్ సరిపోతుంది. ఆకర్షణీయమైన ప్రమోషనల్ లుక్‌తో అందాల రాశీ ఆజ్యం పోసింది. సౌందర్యంలో రాశీ రిచ్ అండ్ డైనమిక్ అని ప్రశంసించాలి. ఇటీవల యోధా ప్రమోషన్స్ లో సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో చేతులు కలిపి ప్రేమగా ఉన్న వీడియో సోషల్ మీడియా సంచలనానికి దారితీసింది. వారాంతంలో సిద్ధార్థ్ - రాశి జైపూర్‌లో కనిపించారు, అక్కడ వారు జిందగీ తేరే నామ్ పేరుతో యోధా ప్రారంభ పాటను విడుదల చేశారు. వారి పర్యటనలోని ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ముఖ్యంగా వీరిద్దరూ చేతులు పట్టుకున్న వీడియోతో అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. సిద్ధార్థ్ భార్య కియారా అద్వానీ అభిమానులు బహిరంగ కార్యక్రమంలో సిధ్ చేష్టలను విమర్శించారు. యోధా ప్రచార కార్యక్రమాల్లో రాశీ తో అతడు ఎంతో సన్నిహితంగా కనిపించాడు. ఇది కియరా అభిమానులకు నచ్చలేదు. సాగర్ ఆంబ్రే - పుష్కర్ ఓజా దర్శకత్వం వహించిన యోధా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మించారు. సిద్ధార్థ్ మల్హోత్రా - రాశి ఖన్నాతో పాటు, ఈ చిత్రంలో దిశా పటాని కూడా నటించారు. మార్చి 15న థియేటర్లలోకి రానుంది.

## జిల్లనిపిస్తున్న కేతిక అందాలు

స్టైకింగ్ ఫోజ్‌లతో కుర్రకారు గుండెల్ని జిల్లనిపించడంలో ఎప్పుడూ ముందుంటుంది కేతిక శర్మ. ఈ దిల్లీ బ్యూటీ అందంలో నటనలో ఇప్పటికే నిరూపించుకుని తెలుగు యువహీరోల సరసన సరిజోడుగా ఎదిగింది. సౌత్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో వర్ధమాన తారగా కేతికా శర్మ ఒక వెలుగు వెలుగుతోంది. తన అద్భుతమైన గ్లామరస్ లుక్స్ స్టైల్‌ను ఎలివేట్ చేస్తూ వరుస ఫోటోషూట్‌లతో ఆకర్షిస్తోంది. 2023లో పవన్ కళ్యాణ్ నటించిన బ్రో చిత్రంలో సాయిధరమ్ సరసన కేతిక అద్భుతంగా నటించింది. మెగా హీరోల సరసన స్క్రీన్‌ను షేర్ చేసుకున్న కేతికకు ఇప్పుడు అద్భుతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. అదేక్రమంలో ఇటీవలి ఫోటోషూట్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వందల వేల లైక్‌లతో దూసుకెళుతున్నాయి. దర్శకనిర్మాత పూరి జగన్నాథ్ కేతికను 2019 విడుదలైన రొమాంటిక్ చిత్రంతో పరిశ్రమకు పరిచయం చేసాడు. అరంగేట్రం నెమ్మదిగా ఉన్నా కానీ, కేతిక ప్రతిభ సంకల్పం లక్ష్యం పరిశ్రమ గమనించింది. సాయిధరమ్ సోదరుడు వైష్ణవ్ తేజ్ సరసన రంగం రంగ వైభవంగా లో అవకాశం అందుకుంది. ఇక లేటెస్ట్ ఫోటోషూట్లతో విరుచుకుపడే ఈ బ్యూటీ తన ఫోటోషూట్‌లకు సంబంధించి విమర్శలు ఎదుర్కొన్నా కానీ.. కేతిక గర్వంగా తన వంపులను ఆవిష్కరిస్తోంది. తనదైన అందం ఆకర్షణతో ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. కేతిక తాజా ఫోటోషూట్ ఇప్పుడు మరోసారి ట్రెండింగ్ గా మారింది. ఈ ఫోటోషూట్ లో అందమైన ఫ్రాక్ లో మిల్కీ వైట్ అందాలను ఆవిష్కరిస్తూ కేతిక మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి.

## యానిమల్ బ్యూటీ మతి పోగొట్టే అందాల ఫోజ్

యానిమల్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిన ముద్దుగుమ్మ తృప్తి డిమ్రి. సినిమాలో ఈ అమ్మడు కనిపించేది కొద్ది సమయం అయినా కూడా అత్యంత కీలకమైన పాత్రలో కనిపించింది. అంతే కాకుండా తన అందంతో ఆకట్టుకుంది. కుర్రకారు హృదయాలను బేజారు చేసింది. తృప్తి డిమ్రి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ ఈ మధ్య కాలంలో రెగ్యులర్ గా వైరల్ అవుతున్న విషయం తెల్సిందే. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్ పై ఇలా సందడి చేసింది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు అందుకు తగ్గ ఔెట్ ఫిట్ తో తృప్తి భలే అందంగా ఉందే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. యానిమల్ సినిమాకు సీక్వెల్ గా రూపొందబోతున్న యానిమల్ పార్క్‌లో తృప్తి పాత్ర మరింత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యానిమల్ సినిమా తర్వాత తృప్తికి బాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వస్తున్నాయని కూడా తెలుస్తోంది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉండటం ద్వారా మరింత ఈ అమ్మడు పాపులారిటీని సొంతం చేసుకున్నట్లు అవుతుందని కొందరు అంటున్నారు. ఇక హీరోయిన్ గా ముందు ముందు తృప్తి స్టార్ హీరోయిన్స్ కి పోటీగా నిలవడం ఖాయం అంటూ ఈమె అందాల ఫోటోలు చూసిన వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038